# యంత్ర విద్య అధ్యాపకులకు అభివృద్ధి కార్యక్రమం

**గణేశ్‌నగర్:** యంత్ర విద్య అధ్యాపకులకు ఈసీఈ విభాగం, ఎస్ఈఈఆర్ అకాడమీలు సంయుక్తంగా శుక్రవారం స్థానిక ట్రినిటి ఇంజినీరింగ్ కళాలశాలలో అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం నిర్వహించాయి ముఖ్య అతిథిగా హాజరైన జెఎన్‌టీయూ ఈసీఈ విభాగాధిపతి బి ప్రభాకర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమంతో సాంకేతిక నైపుణ్యత మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో ట్రినిటి విద్యా సంస్థల అధినేత దాసరి మనోహర్‌రెడ్డి, ఎస్ఈఈఆర్ అకాడమీ సీనియర్ టెక్నికల్ టీం లీడర్ వంశీ చక్రధర్, పరమేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాజారావు, కన్వీనర్ వి మహేందర్, పరిపాలన విభాగాధిపతి ఎన్ రాధాకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు